క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



పాలువాయి జంక్షన్(రెంటచింతల): సత్రశాల పరాశక్తి సిమెంట్ ప్యాక్టరీ యాజమాన్యం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమని తహసీల్దారు పి. బ్రహ్మయ్య అన్నారు. శనివారం పాలువాయి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారం భించి, మాట్లాడారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు చల్లటి మంచి నీటిని 70 రోజుల పాటు పంపిణీ చేసేలా పరాశక్తి యాజమాన్యం చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగ నాయకులు, ఆర్ఐ దాసరి కాం తారావు, సిమెంట్ ప్యాక్టరీ ప్రతినిధి కేసర వేణు గోపాల్‌రెడ్డి, జానీ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



రెంటచింతల: మండల కేంద్రం రెంటచిం తలలోని మాచర్ల– గుంటూరు ప్రధాన రహదా రిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి పర్యవేక్ష ణ(ఫ్లయింగ్ స్క్వాడ్) అధికారి కె.పాపయ్య నేతృత్వంలోని బృందం శనివారం ముమ్మరం గా వాహనాల తనిఖీ చేపట్టింది. పాపయ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మండలంలో ఈ తనిఖీలు చేపడు తామని తెలిపారు. వాహనాల్లో పరిమితికి మం చి నగదు, మద్యం, బంగారం, వెండి వస్తువులు తీసుకెళ్ల రాదని తెలిపారు.

వలంటీర్ల రాజీనామా



గురజాల : సీఎం జగనన్న గెలుపునకు కృషి చేస్తామని గురజాల నగర పంచాయతీలోని జంగమహేశ్వరపురం వలంటీర్లు మూకుమ్మ డిగా శనివారం రాజీనామా చేశారు. సీఎం వైఎస్ జగన్ వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి, ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. 31 మందికి వలంటీర్లు కార్యదర్శి అనూషకు రాజీనామా పత్రాలు అందజేశారు.

మూడు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

రెంటచింతల: మండలంలోని తుమ్మకోట, పాలువాయి, పశర్లపాడు గ్రామాల్లో కారెం పూడి సీఐ చిన మల్లయ్య నేతృత్వంలో ఎస్ఐ కె.వెంకట నారాయణరెడ్డి, బీఎస్ఎఫ్ దళాలు శనివారం కవాతు నిర్వహించారు. స్వేచ్ఛా యుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు.

క్రీడల్లో సెయింటాన్స్ విద్యార్థుల ప్రతిభ



మాచర్ల: పట్టణంలో సాగర్ రోడ్డులోని సెయిం టాన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు మహారాష్ట్రలోని ఔరంగా బాద్‌లో ఈ నెల 1 నుంచి 4వ తేదీ వరకు జరి గిన 36వ జాతీయ స్థాయి ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో కార్తీక్, బోపేం ద్ర, వై.పార్థసారథి గోల్డ్ మెడల్ సాధించారని ప్రిన్సిపల్ రెవ. సిస్టర్ రాయల్ మేరి తెలిపారు. శనివారం ముగ్గురు విద్యార్థులను సత్కరించి, మెమెంటోలు అందించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.కుమార్, ప్రతాప్, ఉపా ధ్యాయులు సంతోష్, వినేష్, వెంకట్, రత్న, ప్రకాష్, ప్రసాద్, నాగేశ్వరరావు, ప్రేమ్, మధు రవాణి ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



మాచర్ల రూరల్: స్థానిక కొత్తపల్లి గ్రామంలో అల్లం రామిరెడ్డి ఫౌండేషన్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, ప్యాడ్‌లను పంపిణీ చేశారు. రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఎంపీపీ, ఆర్‌సీఎం పాఠశాలల్లోని విద్యార్థులకు ఏటా వస్తువులను ఉచితంగా అం దిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు అల్లం కోటి రెడ్డి తెలిపారు. అల్లం రామ్మోహన్‌రెడ్డి, శ్రావణి, రమ్య, రాంబాబు, హెచ్ఎం పిచ్చయ్య, ఉపా ధ్యాయులు ఆదిలక్ష్మి, విజయకుమారి, మల్లిక, భారతి, నాసరమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో ముస్లింలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల పెద్ద మసీదులో ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ముస్లింల అభ్యున్నతి వైఎస్సార్ సీపీ తోనే సాధ్యమైందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శనివారం మర్కస్ మసీదు(పెద్ద మసీ దు)లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అభివాదం చేసి, వారితో పాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం మసీదులో నమాజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముస్లింలకు అన్ని రంగాల్లో వైఎస్సార్ సీపీ సముచిత స్థానం కల్పించిందన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎండీ గఫార్, మాచవరం ఎంపీ పీగా చింతపల్లి నన్నెకు అవకాశం కల్పించామని చెప్పారు. గురజాల మున్సిపల్ వైస్‌చైర్మన్‌గా బడే జాని, పిడుగురాళ్ల మున్సిపాలిటీ షేక్ జైలాబ్దిన్‌కి అవకాశం కల్పించామని, గురజాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ముస్లింలకు సముచిత స్థానం కల్పించామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ తొలగి స్తామని చెబుతున్నారని, బీజేపీకి మద్దతు తెలిపే పార్టీలను నమ్మవద్దని, పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని అటువంటి వారిని తరిమికొట్టాలని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. అన్నిటికంటే విలువైంది విద్య అని, నాలుగు శాతం రిజర్వేషన్‌తో పిల్లల భవిష్యత్ బంగారు బాట అవుతుందన్నారు. నర్సరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్‌యాదవ్‌ను, గురజాల ఎమ్మెల్యేగా తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎండీ గఫార్, నర్సరావుపేట ఎన్నికల పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, షేక్ జానిబాబు, ఎండీ అలీం, షేక్ సైదావలి, షేక్ మస్తాన్‌వలి, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, జానిబాషా తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీ వల్లి

పిడుగురాళ్లరూరల్: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో ఎ. శ్రీవల్లి అన్నారు. పట్టణంలోని జానపాడు గ్రామం లోని హైస్కూల్‌లో బాల్య వివాహాలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు వివాహ వయస్సు అని చెప్పారు. అదేవిధంగా అంగన్‌వాడీలు, ఆయాలు ఎప్పటికప్పుడు గ్రామాల్లో, పట్టణాల్లో పరిశీలనలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తి మృతి



దాచేపల్లి : రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మృతుడు గుంటూరు శారద కాలనీకి చెందిన సత్తు నాగరాజు(45)గా జీఆర్పీ పోలీసులు గుర్తించారు. వివరాల మేరకు.. గుంటూరు నుంచి రైలులో సికిం ద్రాబాద్‌కు నాగరాజు వెళ్తున్నాడు. ఈ క్రమంలో నడికుడి రైల్వేస్టేషన్‌లో జారిపడి తీవ్రంగా గాయప డ్డాడు. గమనించిన జీఆర్పీ పోలీసులు 108 వాహనంలో నరసరావుపేట ప్రభుత్వ హస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృ తుడి వివరాలకు నడికుడి జీఆర్పీ కార్యాలయం నం బరు 94403 09859కు సంప్రదించాలని కోరారు.

కండ్లకుంట, కేపీగూడెంలో పోలీసు కవాతు



కవాతు చేస్తున్న పోలీసు, కేంద్ర బలగాలు

వెల్దుర్తి: మండలంలోని కండ్లకుంట, కొత్త పుల్లారెడ్డి గూడెం గ్రామాల్లో శనివారం మాచర్ల రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో సీఐఎస్ఎఫ్ పోలీసు సిబ్బం దితో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహిం చడం జరిగిందన్నారు. అందులో భాగంగా గొట్టిపాళ్ల గ్రామంలోని వీధుల్లో కవాతు నిర్వహిస్తు న్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా ముందుస్తు జాగ్రత్త చర్యగా ఈ కవాతు నిర్వహిస్తున్నామన్నారు. వెల్దుర్తి ఎస్ఐ శ్రీహరి, రూరల్ ఎస్ఐ రాజశేఖర్, నాగార్జున సాగర్ కొండారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



దాచేపల్లి: తక్కెళ్లపాడుకి చెందిన పది మంది గ్రామ సచివాలయ వలంటీర్లు శనివారం ముకుమ్మడిగా రాజీనామా చేశారు. ప్రజలు, ప్రభుత్వానికి వార ధిగా పనిచేస్తున్న తమపై దుష్ప్రచారం చేస్తున్న చం ద్రబాబు వ్యాఖ్యలకు మనస్థాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. స్థానిక ఎంపీడీవో వెం కటనారాయణమ్మను కలిసి రాజీనామా పత్రాలను సమర్పించారు. వలంటీర్లుగా రాజీనామాలు చేసిన తాము జగనన్నని రెండోసారి సీఎం చేసేందుకు కష్ట పడి పనిచేస్తామని చెప్పారు.

గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చండి

సర్వసభ సమావేశంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బెల్లకొండ మీరయ్య

పెదకూరపాడు: మండలంలో 20 గ్రామ పంచాయ తీల్లో తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రణాళి కలు సిద్ధం చేయాలని ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య కోరారు. శనివారం పెదకూరపాడు మం డల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మీరయ్య అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తాగునీరు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, మండల పరిషత్ నిధులతో బోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాగర్జున సాగర్ నుంచి తాగునీటి అవసరాలు నిమిత్తం వచ్చే నీరు ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయం తో పని చేసి, చెరువులను నింపాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీకి వేసవిలో పని కల్పించాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశానికి పలు శాఖలు అధికా రులు గైర్హాజరయ్యారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని తెలిపారు. పలు శాఖల పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్య క్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వైఎస్ ఎంపీపీ షేక్ చాంద్ బాషా, ఎంపీ డీవో మల్లేశ్వరి, తహసీల్దారు ప్రభాకరరావు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

యువజన విభాగం మండలాధ్యక్షుడు సస్పెన్షన్

పిడుగురాళ్లరూరల్: వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు నాగరాజును సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ చల్లా పిచ్చి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీకి, పార్టీ కార్యక్రమాలకు అతనికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గురజాల : గురజాల, పులిపాడు రహదారిలోని 33/11 కేవీ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు కారణం గా విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడీఈ ఎం.శ్రీనివాసరావు , ఏఈ షేక్ మస్తాన్‌వలి శనివారం ప్రకటనలో తెలి పారు. పులిపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని సమాధా నంపేట, గొట్టిముక్కల, తేలుకుట్ల, దైద, పులిపాడు గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరు గుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి

- గ్రామీణ ప్రాంతాల్లో వడదెబ్బ నివారణపై అవగాహన
- పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రమాదేవి



బొల్లవరంలో ఓఆర్ఎస్ ద్రావణం అందిస్తున్న వైద్య సిబ్బంది

ముప్పాళ్ళ: పెరుగున్న ఎంత తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని పీహెచ్‌సీ వైద్యాధికారి పి.ర మాదేవి సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వడదెబ్బ లక్షణాలు, నివారణ చర్యలపై వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చి, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వైద్యాధికారి రమాదేవి శనివారం స్పందిం చారు. ఉదయం 10 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోందన్నారు. శరీరంలో నీటి శాతం కోల్పోవడంతో కళ్లు తిరగడంతో పాటుగా కండరాలు పట్టుకోవడం, తల తిరగడం, చెమటలు పట్టడం లాంటి పలు లక్షణాలు కనిపిస్తే వైద్య సిబ్బందిని సం ప్రదించాలన్నారు. బయటకు వెళ్లేప్పుడు తప్ప నిసరిగా ఓఆర్ఎస్ ద్రావణాన్ని కలిపిన నీటిని వెంట తీసుకెళ్లాలని చెప్పారు. సన్ గ్లాసెస్.. తలకు టోపీ ధరించాలన్నారు. ఆహారంలో ఎక్కువుగా ద్రవ పదార్థం ఉండేలా చూసుకోవాలన్నారు. పలుచని నూలు దుస్తులు ధరిస్తే బాగుంటుందన్నారు. రోజుకు కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరి నీళ్ల సేవిస్తే మంచిదని చెప్పారు. అన్ని గ్రామాల్లో వడదెబ్బ లక్షణాలపై వైద్య సిబ్బం దితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఓఆ ర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

విశ్రాంత హెచ్‌ఎంకు అవార్డు

సత్తెనపల్లి: విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, రచ యిత్రి డాక్టర్ సరికొండ రమాదేవికి అభినందన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉత్తమ మహిళా ఉగాది అవార్డ్స్‌లో భాగంగా తెలుగు మహిళా అవార్డును శుక్రవారం హైదరాబా ద్‌లో ప్రదానం చేశారు. విభ్రాంత్ వాయిసెస్ డిజి టల్ స్టూడియో అధ్యక్షుడు నాదమునుల రామ రావు, కోశాధికారి ఆర్.స్నేహారెడ్డి, ప్రముఖ గాయ కుడు వెంపటి మూర్తి శ్రీరాములు, గాయకులు ఆర్. కె.ఫణి, కాళహస్తి రాజ్యలక్ష్మి, మిస్ ఉదయం సోషల్ వర్కర్ అభినందన చేతుల మీదుగా రమాదే వికి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.

నర్సింగ్ వృత్తి పవిత్రం



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ రాధ

సత్తెనపల్లి: నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఏరియా వైద్యశాల నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ అన్నారు. పట్టణంలోని వేద నర్సింగ్ స్కూల్ విద్యార్థినులకు శనివారం నర్సింగ్ క్యాప్ బహూకరిం చారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులతో ప్రభుత్వ వైద్యశాల హెడ్ నర్స్ వెంకటేశ్వరమ్మ వృత్తి ప్రమాణం చేయించారు. అనంతరం జరిగిన సభకు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ మామిడి మాలతి అధ్య క్షత వహించారు. రాధ మాట్లాడుతూ నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన వారికి దేశ, విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. పేదలకు సేవ చేసేం దుకు ఈ వృత్తి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంద న్నారు. సత్తెనపల్లి ప్రాంతంలో నర్సింగ్ విద్యను ప్రవేశ పెట్టిన వేద విద్యా సంస్థల యజమాన్యాన్ని అభినందించారు. చదువు కన్నా క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం తల్లితండ్రుల సమక్షం లో విద్యార్థులకు క్యాప్‌లు అందించారు. ఈ కార్యక్ర మంలో అడ్మిన్ డైరెక్టర్ చింతాడ ప్రభావతి, అకా డమిక్ డైరెక్టర్ సూర్య ప్రకాష్, అధ్యాపకులు అనూష, సింధూష, పవిత్ర, ప్రియ, జ్యోతి, విజయ శాంతి, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

20లోగా దరఖాస్తు చేసుకోవాలి

రెంటచింతల: స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో వివిధ తరగతులలో ఇంగ్లిష్ మీడియంలో 2024–25 విద్యాసంవత్సరం ప్రవేశం కోరు బాలురు ఈ నెల 20వ తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకో వాలని ప్రిన్సిపాల్ సింహాద్రి మోహన్ కోరారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ 5వ తరగతిలో 40 సీట్లను, 6, 7, 8, 9 తరగతులలో ఉన్న ఖాళీలను తరగతుల వారీగా రోస్టర్ విధానంలో భర్తీ చేయడం జరుగు తుందన్నారు. ఎస్టీలకు 78 శాతం, ఎస్సీలకు 12 శాతం, బీసీలకు 5 శాతం , ఓసీలకు 2 శాతం, పీహెచ్‌సీలకు 3 శాతం చొప్పున రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. అన్ని తరగతులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 22వ తేదీన పాఠ శాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటు స్టడీ సర్టిఫి కెట్, విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్ నకలు, రెండు పాస్‌పోర్టు ఫోటోలు, రేషన్ కార్డును జత చేసి అందచేయాలన్నారు. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధించడం జరుగుతుం దన్నారు. పూర్తి వివరాలకు 9951640484 సంప్రదించాలని ఆయన కోరారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్



ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పీఆర్కే, పీవీఆర్

మాచర్ల: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి శుక్రవారం రాత్రి ముస్లిం నాయకుడు సీలింగ్ బాష ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. స్థానిక ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయ కులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, కౌన్సిలర్లు షేక్ మస్తాన్‌వలి, షేక్ కరిముల్లా, సుభాని, నాగుల్‌మీరా తదితరులు ఉన్నారు.

చర్చి ప్రతిష్ఠోత్సవంలో పిన్నెల్లి

దుర్గి: దయతో జీవించాలని ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు సందేశామిచ్చారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శని వారం ధర్మవరం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన ఏసయ్య ప్రార్థన మందిర ప్రతిష్ఠోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా జరిగిన కార్యక్రమంలో పీఆర్కే మాట్లా డుతూ ఐకమత్యంతో సంఘ పెద్దలు సువిశాలమైన ప్రార్థన మందిరాన్ని తక్కువ కాలంలో నిర్మించడం అభినందనీయమన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్ల ప్పుడూ సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. చర్చి పాస్టర్ ప్రార్థనలు చేసి, పిన్నెల్లిని ఆశీర్వదించారు. దైవ సహాయకులు డెలిగేట్స్ సంఘ పెద్దలు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొత్త వెంకటేశ్వర్లు, గంగారావు వెం కట్‌రెడ్డి, జానకిరాము, అరిగెల కొండలు, కటకం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం

డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ జోసఫ్‌కుమార్

మాచవరం: మండలంలో ఉపాధి హామీ పనులు వేగ వంతగా చేపట్టాలని డ్వామా పీడీ జి. జోసఫ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీలతో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎన్ఎంఎంఎస్ యాప్, ఎస్సీ, ఎస్టీలకు పనులు కల్పన, కొత్తగా చేపట్టాల్సిన పనులు, వేత నాల చెల్లింపులు తదితర అంశాలపై చర్చించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి నూరు పని దినాలు కల్పించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాల న్నారు. విధి నిర్వహణలో ఎవరూ అలసత్వం వహిం చవద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీడీ జె.సురేంద్ర, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏపీఓ వెంక టేశ్వర్లు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ రాజీనామా



రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న కనకారెడ్డి

మాచవరం: మండలంలోని వేమవరం గ్రామ ఉప సర్పంచ్ పదవికి గాదె కనకారెడ్డి శనివారం రాజీ నామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ సురేష్‌బాబుకు అందజేశారు. ఏడాది పాటు ఆయన ఇన్‌చార్జి సర్పంచ్ కొన సాగారు. త్వరలోనే ఉప సర్పంచ్ ఎన్నికకు నోటిఫి కేషన్ విడుదల చేస్తామని ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివాయా దవ్, దొంతేటి కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయ కులు పెరుగు రోశయ్య, గుమ్మా హుస్సేనయ్య, గుర్రం గురవారెడ్డి, శానంపూడి కృష్ణారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

గుంత పూడ్చండి



మాచర్ల: పాత మాచర్లలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే దారిలో పీర్ల చావిడి వద్ద ఎదురుగా ఉన్న రహదారిలో గుంత ఏర్పడి ప్రమాద కరంగా మారింది. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో రాత్రిళ్లు వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. పది రోజులకు పైగా ఈ గుంత పూడ్చకుండా ఉండటంతో భక్తులకు ఇబ్బంది తప్పదని స్థానికులు అంటున్నారు.

ఘనంగా చీమలమర్రి తిరునాళ్ల



నకరికల్లు: మండలంలోని చీమలమర్రి గ్రామంలో ఉన్న ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల మహో త్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ 34వ వార్షికోత్సవం పురస్కరించుకొని విశే షపూజలు చేశారు. అర్చకులు నారాయణం వెంకట నరసింహాచార్యులు, అజయ్‌స్కంద, శేషుబాబు, రామ్‌కిరణ్, రామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో విశేష ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. పండ్లు, వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అరటిపండ్ల గెలలతో ఆలయాన్ని అలంకరించడం స్వామివారి వైభవాన్ని చాటింది. స్వామివారి ఏకాహం నిర్వహించారు. భక్త సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భక్తులు స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



సత్తెనపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలోని వెంకటపతి నగర్ వద్ద శుక్రవారం జరి గింది. ట్రాక్టర్‌ను తప్పించబోయి కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పట్ట ణంలోని 23వ వార్డుకు చెందిన బాలకోటయ్య, రబ్బానీలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఎం నాయకుడి మృతి



సత్తెనపల్లి: కందువారి పాలెం గ్రామ సీపీఎం సీనియర్ నాయకుడు బగ్గి వెంకటేశ్వ ర్లు(65) శనివారం పాము కాటుకు గురై మృతి చెందాడు. గ్రామంలో జమ్ము కోసేందుకు వెళ్లిన ఆయనను పాము కాటు వేసింది. వైద్యశాలకు తీసుకు రావడం ఆలస్యం కావడంతో మృతి చెం దారు. మృతుడికి భార్య నాగేశ్వరమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వర్లు మృతి చెందడంతో కందుల వారిపాలెం సీపీఎం శాఖ ప్రగాఢ సానుభూతి తెలిపింది.